మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం
06 సెప్టెంబర్ 2026
పేజీలు : 6
@mvaartanews
www.mivaartanews.com

# ఉద్యోగుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం.

- ఈనెల 10న ఉద్యోగులసభకు ఖమ్మం నుంచి పెద్దఎత్తున తరలిరావాలి.
- టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు.





**ఖమ్మం సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న భారీ ఉద్యోగుల బహిరంగ సభను విజయవంతం చేయాలని టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లో ఈనెల 10వ తారీఖున జరగనున్న ఉద్యోగుల సభకు మద్దతుగా టీజీఈ జేఏసీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో, జిల్లా చైర్మన్ శ్రీ గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఖమ్మంలో భారీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్, మహిళా ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

సమావేశం అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడారు. హైదరాబాద్ ఉద్యోగుల సభకు భారీగా హాజరు కావాలి  మారం జగదీశ్వర్.జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, ముందుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.  206 ఉద్యోగ సంఘాలతో టీజీఈ జేఏసీ ఏర్పడిందని, ప్రతి సంఘం సొంత ఎజెండాతో కాకుండా ఉమ్మడి ఎజెండాతో ముందుకు సాగాలని సూచించారు. విడివిడిగా పోరాటాలు చేయడం వల్ల కంటే జేఏసీ ఆధ్వర్యంలో అందరూ కలిసికట్టుగా ఉద్యమిస్తేనే సమస్యలకు బలమైన పరిష్కారం లభిస్తుందని తెలిపారు.జేఏసీకి నాయకుడిగా నేను ఒక విమానాన్ని నడుపుతున్నాను. ఆ విమానంలో జేఏసీకి చెందిన ప్రతి ఉద్యోగి ఉన్నారు. ఆ విమానాన్ని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అందుకు మీ అందరి సహకారం అవసరం అని మారం జగదీశ్వర్ ఉద్యోగులను ఉద్దేశించి ఉత్సాహపరిచారు. మొదటి తారీకు జీతం ఇవ్వడం అనేది ప్రభుత్వ బాధ్యత అని, ఉద్యోగుల కృషి వల్లే ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈనెల 10న హైదరాబాద్‌లో జరిగే సభకు ఖమ్మం జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి గారే మా తల్లి, మా తండ్రి. మా సమస్యలు, మా గోడు ఆయనకే వినిపిస్తాం అని అన్నారు.ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ.12 వేల కోట్ల బకాయిలను జేఏసీ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం చెల్లించడం సంతోషకరమన్నారు.ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలుపై తీసుకున్న చర్యలను పరిశీలించి, తెలంగాణలో కూడా నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి సీపీఎస్ రద్దుకు చర్యలు చేపట్టాలని కోరారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు కష్టపడి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని, పోరాటం నుంచి వచ్చిన నాయకుడిగా ఉద్యోగుల కష్టాలు, సమస్యలను అర్థం చేసుకుని న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని మారం జగదీశ్వర్ తెలిపారు. ఉద్యోగులు, సంఘాల నాయకులు పెద్దఎత్తున స్పందించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పీఆర్సీ వెంటనే ఇవ్వాలి పెండింగ్ డీఏలు విడుదల చేయాలి ఏలూరి.టీజీఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖమ్మం ఉద్యమాల గుమ్మం. ఖమ్మం జిల్లా ఉద్యోగులకు ఉద్యమాలు కొత్త కాదు అన్నారు. తెలంగాణ ఉద్యమంలోనూ ఖమ్మం జిల్లా ఉద్యోగులు క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.జేఏసీ ప్రకటించిన 64 డిమాండ్లలో అనేకం ప్రభుత్వం పరిష్కరించిందని, ఇంకా మిగిలిన ప్రధాన సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగులు ఇప్పటికే సుమారు మూడు సంవత్సరాల పీఆర్సీ ప్రయోజనాన్ని కోల్పోయారని తెలిపారు. వెంటనే పీఆర్సీ నివేదికను అందించి, రెండు నెలల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. డీఏలను జీపీఎఫ్‌లో జమ చేయడంతో పాటు సీపీఎస్ ఉద్యోగులకు నగదు రూపంలో చెల్లించాలని సూచించారు.ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన సుమారు రూ.10 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రతి నెల రూ.2 వేల కోట్ల చొప్పున బకాయిలను చెల్లించి ఉద్యోగులకు ఊరట కల్పించాలని కోరారు.ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తుంద...

# బదిలీ పై వెళ్తున్న సివిల్ ఆఫీసర్ రవి కుమార్ కు అభినందనలు.

- నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కుమార్ కు శుభాకాంక్షలు.
- ఐఎన్టియుసి నేత తీగల క్రాంతి కుమార్.



**సత్తుపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి ఏరియా సివిల్ డిపార్ట్మెంట్లో సీనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాకు వెళుతున్న రవికుమార్ ను సత్కరించి అభినందనలు తెలిపిన ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్. వారు మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియా సింగరేణి క్వార్టర్, కమ్యూనిటీ హాల్, ఇండోర్ స్టేడియం , జేవియర్ ఓపెన్ కాస్ట్ వర్క్ షాప్, కిష్టారం కాలనీ, కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు లో వివిధ నిర్మాణాల ఏర్పాటులో క్రియాశీలక పాత్ర పోషించారు. అదేవిధంగా సివిల్ అధికారి రవికుమార్ విధుల పట్ల అంకితభావం, సంస్థ పై అపారమైన గౌరవం వృత్తినే దైవంగా భావించి, క్రమశిక్షణ, నీతి, నిజాయితీ పట్టుదల లాంటి అనేక గుణ గణాలు కలిగిన అత్యుత్తమ అధికారిగా గుర్తింపు పొందిన ఆయన కార్మికులతో పాటు తోటి అధికారులతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాడని కార్మిక సంక్షేమానికి ఎంతగానో దోహద పడ్డాయని ఈ సందర్భంగా తెలియచేశారు. ఏరియా ఉత్తమ అధికారిగా ప్రతిభ కనబరిచి యాజమాన్యంతో సత్తుపల్లి ఏరియా ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్నారని ఈ సందర్భంగా క్రాంతి కుమార్ అభినందించారు. అనంతరం సత్తుపల్లి ఏరియా అడిషనల్ ఇంజనీర్,గా బాధ్యతలు స్వీకరించిన సంతోష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి స్వాగతం పలికారు. సత్తుపల్లి ఏరియా ఉద్యోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# నారాయణ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.




**ఖమ్మం సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మం నారాయణ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు జరిపినారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు, ప్రసంగాలతో ఉపాధ్యాయుల పట్ల తమ గౌరవాన్నివ్యక్తంచేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. నవీన్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై సత్తుపల్లిలో బీఆర్ఎస్ రణభేరి.






- విద్యార్థులు, నిరుద్యోగులతో సండ్ర వెంకట వీరయ్య భారీ ర్యాలీ.

**సత్తుపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి ఎన్నికల సమయంలో యువత, విద్యార్థుల భవిష్యత్తును మార్చుతామని యూత్ డిక్లరేషన్ పేరుతో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.1000 రోజులు పూర్తయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా యువతను మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన 1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై పోరుబాట లో భాగంగా సత్తుపల్లిలో విద్యార్థులు, నిరుద్యోగులతో కలిసి భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ర్యాలీలో యువత,
విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.100 రోజుల్లో లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయినా ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి, మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, విద్యా భరోసా కార్డులు వంటి హామీల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, గురుకుల విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సండ్ర ఆరోపించారు. జిల్లాకో యూపీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్, టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన, పోటీ పరీక్షల దరఖాస్తు రుసుముల మినహాయింపు వంటి హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, యూత్ డిక్లరేషన్‌లోని ప్రతి అంశంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు.విద్యార్థులు, నిరుద్యోగులు తమ హక్కుల కోసం రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. యువత భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా వెంటనే హామీలను అమలు చేయాలి. లేదంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో నిరుద్యోగులు, విద్యార్థుల పక్షాన ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని సండ్ర హెచ్చరించారు.బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్త 1000 రోజుల నిరసన కార్యక్రమాల్లో యువత, విద్యార్థుల సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తోంది.

# దేశవ్యాప్త సమగ్ర కులగణన చేయాలి.

- తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్.




**ఖమ్మం సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖచ్చితంగా ఎస్‌సి, ఎస్‌టిల మాదిరిగా బిసిలకు క్యాస్ట్, సబ్ క్యాస్ట్ కాలమ్ పెట్టాలని పేర్కొన్నారు. బిసిల గణన లేకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు. అంతేగాకుండా సబ్ క్యాస్ కాలమ్ లేకపోవడంతో బిసిల్లోని ఉప కులాల జనాభా తెలియడం లేదన్నారు. దీని వల్ల ఏ కులం ఎంత జనాభా అన్నది అర్థంగాకుండా పోతోందన్నారు. అందుకే బిసిల్లోని ఉప కులాల కాలమ్ పెట్టి జనగణన చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 8, 9 జీవోలను రద్దు చేయాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొదిల సతీష్ యాదవ్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి యలమందల జగదీష్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు, స్టేట్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కొత్తా వినయ్ బాబు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కొరివి ధనలక్ష్మి, నాయుకులు పొన్నం వెంకటేశ్వర్లు గౌడ్, రావుస్వామి, రాజేష్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గళమెత్తిన బీజేపీ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించాలి: నూప రమేష్.



**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండల బీజేపీ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు నూప రమేష్ అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ.. చర్ల మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, రైతు సమస్యలు, ఇతర ప్రజా సమస్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ మండల శాఖ నిరంతరం పోరాడుతుందని, సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని చర్ల మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని, ప్రతి గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.
అదే రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా మండలవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సేవా పఖ్వాడాలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు, మొక్కలు నాటడం, పేదలకు సహాయం చేయడం తదితర కార్యక్రమాలను చేపట్టాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.
ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబాహీమ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గునురి రమణ, మండల ప్రధాన కార్యదర్శి బోడిక సందీప్, కార్యదర్శులు ముత్తవరపు శ్రీనివాస్, చారి విశ్వనాథం, కుప్ప మాధవరావు, యువ మోర్చా అధ్యక్షులు పి. వినయ్, అనంతపూర్ సతీష్, సుక్క శివ తదితరులతో పాటు వివిధ మోర్చాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా పద్మశాలి సంఘం.

- అనారోగ్యంతో చికిత్స పొందుతున్న దీపిక కుటుంబానికి రూ.41 వేల ఆర్థిక సాయం.



**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండల కేంద్రంలోని గణేశ్‌నగర్‌కు చెందిన ఫోటో స్టూడియో నిర్వాహకుడు, న్యూస్ రిపోర్టర్ బొల్లె సందీప్ భార్య బొల్లె దీపిక (23) రక్తంలో ఇన్ఫెక్షన్ కారణంగా పలు అనారోగ్య సమస్యలు తలెత్తడంతో భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులు అధికంగా కావడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి పద్మశాలి సంఘం అండగా నిలిచింది. దీపిక కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న సంఘ సభ్యులు ఫండ్ రైజింగ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ క్రమంలో సేకరించిన రూ.41,000లను శనివారం ఉదయం 10 గంటలకు శేశెట్టి సాంబశివరావు చేతుల మీదుగా బొల్లె సందీప్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘ కార్యవర్గ సభ్యులు లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ.. ఎవరు, ఎక్కడ, ఏ సందర్భంలో కష్టాల్లో ఉన్నా సంఘ పెద్దల దృష్టికి తీసుకువస్తే, వారికి అండగా నిలిచేందుకు సంఘ సభ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. సంఘం ద్వారా సహాయం పొందిన ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో కష్టాల్లో ఉన్న ఇతరులకు తమవంతు సహాయం అందిస్తే సమాజంలో ఎవరూ ఒంటరిగా బాధపడాల్సిన పరిస్థితి ఉండదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఈర్ని కృష్ణమోహన్, చింతా నాగుబాబు, దొడ్డి తాతారావు, బండారు భరణి, దొడ్డి సూరిబాబు, వలుస లింగమూర్తి, ఇర్సవడ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్‌కెక్కిన చర్ల చిన్నారి!గర్వకారణం.

- ఆరో తరగతి విద్యార్థిని లేక్ష్యశ్రీ కరాటేలో అరుదైన గౌరవం.
- వనవాసీ కళ్యాణ పరిషత్ కార్యదర్శి మురళి.





**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** చర్ల ప్రాంతానికి చెందిన ఆరో తరగతి విద్యార్థిని నంబూరి లేక్ష్యశ్రీ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ ప్రశంసించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కరాటే పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించిన సందర్భంగా... వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో లేక్ష్యశ్రీని శాలువాతో ఘనంగా సత్కరించారు. నిలయ కమిటీ ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మురళీకృష్ణ మాట్లాడుతూ.. మన్యం ప్రాంతం నుండి మొట్టమొదటిసారిగా ఒక చిన్నారి గిన్నిస్ బుక్‌లో స్థానం సంపాదించడం ఈ ప్రాంతం...

# కమ్యూనిస్టులు చిరస్మరనీయులు..



**కొత్తగూడెం సెప్టెంబర్ 05 మీ వార్త ఆర్ సి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోగల రామవరం 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీ సిపిఐ వార్డు సభ్యులు కామ్రేడ్ ఎల్లబోయిన రాములు అనారోగ్యం కారణంగా నిన్న సాయంత్రం మరణించారు. 2ఇంక్లైన్ గ్రామం లో రెండు దఫాలు ఏకగ్రీవంగా సిపిఐ తరుపున ప్రాతినిధ్యం వహిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కమ్యూనిస్ట్ పార్టీ ని 2ఇంక్లైన్ లో మొనగాడు పార్టీ గా నిలబెట్టడం లో 2ఇంక్లైన్ పార్టీ సభ్యులతో కలిసి ముందుకు సాగుతూ అసువులు బాసిన అమరజీవి కామ్రేడ్ ఎల్లబోయిన రాములు అంతిమ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, మరియు జిల్లా పార్టీ కార్యదర్శి సాబీర్ పాషా ఆదేశం తో 2ఇంక్లైన్ గ్రామ పంచాయతీ డివిజన్ పార్టీ తరుపున నిర్వహించడం జరిగింది.ఎల్లబోయిన రాములు సతీమణి వార్డు సభ్యురాలు కళావతి కి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ పరచడం జరిగింది.ఈ కార్యక్రమం 2ఇంక్లైన్ గ్రామ మాజీ సర్పంచ్ గుగులోత్ నగేష్, సర్పంచ్ గుగులోత్ అరుణ, ఉపసర్పంచ్ సింగిరాల రమేష్, రామవరం ప్రజా సంఘాల కార్యదర్శి తూముల శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి మొహమ్మద్ అంకుష్, వార్డ్ సభ్యులు రేణుక గడ్డం మురళి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ పెద్దలు, మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొనికామ్రేడ్ రాములు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# దానవాయిపేట పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం ఉపాధ్యాయులను సన్మానించిన.

- దానవాయి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా.
- గురువు చూపిన బాటలో.. విజయ శిఖరాలకు శిష్యులు
- శిష్యుల భవిష్యత్తుకు గురువులే. సర్పంచ్ రవికుమార్.

**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం ఆర్.కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని దానవాయిపేట గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులను గ్రామ సర్పంచ్ తుర్రం రవికుమార్ మరియు విద్యా కమిటీ చైర్మన్ కణితి రజనిలు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులను శాలువాలతో కప్పి, మొక్కలను బహూకరించి తమ అభినందనలు తెలిపారు. గురువుల సేవలు చిరస్మరణీయం: ఈ సందర్భంగా సర్పంచ్ తుర్రం రవికుమార్ మాట్లాడుతూ.. గురువు లేనిదే ఏ విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోలేడని, తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్ని ఇస్తారని కొనియాడారు. పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న దానవాయిపేట ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమని అన్నారు. సంస్కారమే గురువు అందించే నిజమైన విద్య: విద్యా కమిటీ చైర్మన్ కణితి రజని మాట్లాడుతూ.. మనం ఏ స్థాయిలో ఉన్నా దాని వెనుక గురువుల శ్రమ ఉంటుందన్నారు. పాఠశాలలో చదువుతో పాటు క్రమశిక్షణ, సంస్కారాన్ని నేర్పిస్తున్న ఉపాధ్యాయులకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు. గురువులను గౌరవించడం మన సంస్కృతి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుర్రం రవికుమార్, విద్యా కమిటీ చైర్మన్ కణితి రజని, బట్ట నాన్ రాజ్, చింతకాయల హరిబాబు, సుహాసిని, నీలిమ, అంగన్వాడీ టీచర్లు అనసూయ, రామంజమ్మ, రుంజ రాజా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులలో విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందిస్తూ చక్కగా ఎదిగేలా చూడాలి.





- మార్కుల కంటే సంస్కారం, సత్యం, నైతిక విలువలే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది.
- ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితాలను శాశ్వతంగా మార్చగలరు.
- 131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.
- గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**ఖమ్మం సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:**విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. స్థానిక శ్రీ భక్త రామదాసు కళా క్షేత్రంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు పిల్లల జీవితాలను శాశ్వతంగా మార్చగలరని, మనం ఎంతటి ఉన్నత స్థాయికి ఎదిగినా మన గురువుల పట్ల ఉండే గౌరవం ఎప్పటికీ అలాగే ఉంటుంది. అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలామంది మొదటి తరం విద్యార్థులేనని, అలాంటి పిల్లలకు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్రను కూడా పోషించాలని సూచించారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు విద్యతో పాటు మంచి నడవడిక, విలువలు నేర్పాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పై ఉందన్నారు. వివేకం లేని విద్య శూన్యం. మార్కుల కంటే సంస్కారం ముఖ్యమని, పెద్దలను గౌరవించడం, సత్యం కోసం నిలబడటం, నైతిక విలువలను పాటించడం వంటి విలువలను విద్యార్థులకు బోధించాలి అని కలెక్టర్ పేర్కొన్నారు.తన విద్యాభ్యాసంలో ఉపాధ్యాయుల పాత్రను కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. తనకు 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు బోధించిన టీచర్ తనకు ఎలాంటి ఫీజు తీసుకోకుండా విద్యాబోధన చేయడంతో పాటు, ఆ సమయంలో వారు అందించిన ప్రోత్సాహం, మద్దతు తనను ఈ స్థాయికి తీసుకువచ్చేందుకు దోహదపడిందని భావోద్వేగంతో తెలిపారు.సమాజంలో ప్రస్తుతం అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, గతంలో ఉపాధ్యాయులు ఏదైనా మందలించినా అది తమ మంచికేనని విద్యార్థులు, తల్లిదండ్రులు భావించేవారని కలెక్టర్ అన్నారు. ఇంట్లో కూడా ఉపాధ్యాయులను దేవుని రూపంగా గౌరవించేవారని గుర్తు చేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో జరిగిన సంఘటన దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మంచి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు.ఇల్లు మొదటి పాఠశాల అని, ఇల్లు, పాఠశాలలోని వాతావరణమే పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది అని తెలిపారు.తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ, ఉపాధ్యాయుని పట్ల తనకున్న గౌరవం కారణంగా తనకు అంతగా ఇష్టం లేని సోషల్ సబ్జెక్టు తర్వాత తనకు ఇష్టమైన సబ్జెక్టుగా మారిందన్నారు.

పిల్లలను మంచి మార్గంలో తీర్చిదిద్దే ప్రయత్నంలో ఎప్పుడూ ఆశను వదులుకోకూడదని, ప్రతికూల పరిస్థితుల్లోనూ ఆశావాహ దృక్పథంతో ముందుకు సాగాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడూ ఉత్తముడేనని, అయితే ఈ రోజు ఉత్తమ ఉపాధ్యాయు లుగా గుర్తింపు పొందిన వారికి లభించిన గౌరవం ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అందిస్తున్న సహకారాన్ని కలెక్టర్ అభినందించారు. కోవిడ్ అనంతరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా మారి బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరిగినప్పటికీ, 90 కి పైగా ప్రైవేట్ పాఠశాలలు ముందుకు వచ్చి బెస్ట్ అవైలబుల్ స్కూల్ విధానంలో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించేందుకు సహకరించాయని తెలిపారు. ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలకు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు.ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగిందన్నారు. ఎఫ్ఆర్ఎస్ అమలులో ఖమ్మం జిల్లా ముందంజలో ఉందని, పదవ తరగతి ఫలితాలు కూడా మెరుగ్గా వచ్చాయని తెలిపారు. విద్యా ప్రమాణాల్లో జిల్లా మంచి పనితీరు కనబరుస్తోందని, ఈ ఏడాది ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ ఎఫ్ఎల్ఎన్ లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు.అనంతరం కలెక్టర్ జిల్లాలోని 131 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సీఎంఓ ప్రవీణ్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం వేడుకలు.

**కొత్తగూడెం సెప్టెంబర్ 05 మీ వార్త ఆర్ సి:** కొత్తగూడెం కార్పోరేషన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని 12 వ వార్డులో గల మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువుల ఔన్నత్యాన్ని చాటి చెబుతూ తెలుగు, హిందీ,ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో విద్యార్థులు ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలతో గురువుల గొప్పదనాన్ని చాటి చెప్పారు. అలాగే తరగతుల వారిగా విద్యార్థులు తమ తమ క్లాస్ టీచర్లకు కానుకలు ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ నేటి భౌతిక వాద సమాజం లో విద్యను వ్యాపార దృక్పథం తో చూస్తూ గురువులను గౌరవించటం లేదని ఇది సరికాదన్నారు. సంవత్సరాల తరబడి అదే తరగతి గదుల్లో ఉంటూ, తమ విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చే నిస్వార్థ పరులైన టీచర్లను మనమంతా గౌరవించిన నాడే దేశాభివృద్ధి




సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు శిరీష, సల్మా, నాజీయా, సరస్వతీ, లతీఫా, జేఫీషా, అనితా, విజయలక్ష్మీ, సుహాన, కమల తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





**సత్తుపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త టౌన్ రిపోర్టర్:** సత్తుపల్లి జేవియర్ డిగ్రీ కాలేజ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వై. మహేష్ అధ్యక్షత వహించారు. భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త గొప్ప విద్యావేత్త అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యారంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ శ్రీ వై. మహేష్ గారు మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత మరియు మానవీయ విలువలను పెంపొందిస్తారని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని తెలిపారు. అనంతరం అధ్యాపకులు మరియు విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ, వారి పట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో అంబరాన్నంటిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.

- వైభవంగా ముగిసిన'టీచర్స్ వేడుకలు.

**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** స్థానిక శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు నిర్వహించిన 'టీచర్స్ వీక్' వేడుకలు శనివారం అత్యంత వైభవంగా ముగిశాయి. సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా, సరికొత్త ఆలోచనలతో విద్యార్థులు, యాజమాన్యం కలిసి ఈ వేడుకలను ఒక పండుగలా నిర్వహించారు. పాఠశాల వీక్లీ ప్రోగ్రామ్ 'ఎస్ ఎస్ వి ఎన్ సంస్కార్' లో భాగంగా ఈ వారం రోజులూ ఉదయం ప్రార్థనా సమయంలో గురువుల యొక్క ప్రాముఖ్యతను, సమాజంలో వారి పాత్రను విద్యార్థుల చేతనే ఎంతో అద్భుతంగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'గ్రాటిట్యూడ్ వాల్' (కృతజ్ఞతా గోడ) అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థులు తమకు ఇష్టమైన ఉపాధ్యాయులపై ఉన్న ప్రేమాభిమానాలను, వారు తమకు ఎందుకు ఇష్టమో తెలియజేస్తూ స్వహస్తాలతో రాసిన 'థాంక్యూ కార్డ్స్', చిన్న చిన్న సందేశాలను ఆ గోడ నిండా అంటించారు. పిల్లల అమాయకపు అక్షరాల్లో దాగున్న గురుభక్తిని చూసి ఉపాధ్యాయులు ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున విద్యార్థులంతా ఉపాధ్యాయుల వలె ముద్దు ముద్దుగా దుస్తులు ధరించి వచ్చి అందరినీ అలరించారు. వారే ఉపాధ్యాయులుగా మారి క్లాసులు చెప్పడం, ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడపడం విశేషం. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కోసం యాజమాన్యం పలు సరదా ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేసింది. అనంతరం పాఠశాల యాజమాన్యం తరఫున ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లిఖిత మాట్లాడుతూ.. "అజ్ఞానమనే చీకట్లను పారదోలి, విజ్ఞానమనే కాంతి వైపు మనల్ని నడిపించేది గురువు మాత్రమే. అందుకే మన సంస్కృతిలో గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో పోల్చి అంతటి అత్యున్నత స్థానాన్ని ఇచ్చారు. పిల్లలు చదువుకుని ఎంతటి ఉన్నత శిఖరాలకు ఎదిగినా, తమకు అక్షరాలు నేర్పిన గురువుల గొప్పతనాన్ని వారి మదిలో ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. విద్యార్థుల్లో క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులను పెంపొందిస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న మా ఉపాధ్యాయ బృందానికి నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.
ఈ వేడుకలపై ఉపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ.. "శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో ఇంత ఘనంగా వేడుకలు జరగడం మాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. జీవితంలో ఈ రోజును మేమెప్పటికీ మర్చిపోలేము. ముఖ్యంగా పిల్లలు తమ చేతులతో రాసి అంటించిన 'గ్రాటిట్యూడ్ కార్డ్స్' చూస్తుంటే మా మనసులు ఉప్పొంగిపోతున్నాయి. మా శ్రమకు దక్కిన నిజమైన గౌరవం ఇదే" అని భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు రమేష్, శ్రీదేవి, ప్రమీల, శ్రావణి, పూజ, శైలజ, రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.







ఆకట్టుకున్న 'గ్రాటిట్యూడ్ వాల్'.. ఉపాధ్యాయుల పాత్రను కొనియాడిన డైరెక్టర్ లిఖిత.

# ఎమ్మెల్సీ తాతా మధు సీఎం మంత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి.

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బి ఆర్ఎస్ నేతల ఆరోపణలు అర్ధరహితం.
- విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**కారేపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను వంటావార్పు కార్యక్రమంలో దూషించిన బి ఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సూధన్ వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు మండల నాయకులు హెచ్చరించారు. కారేపల్లి లో గల వైయస్సార్ గాడ్ అయినందు శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కారేపల్లి క్రాస్ రోడ్డులో టిఆర్ఎస్ పార్టీ వంటావార్పు పేరుతో సభ ఏర్పాటు చేసి, 'కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు' అంటూ అబద్ధాలు వల్లే వేస్తూ, సీఎం రేవంత్ రెడ్డిని, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులను ఇష్టానుసారంగా దూషించటం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు సంతోషంగా ఉన్నారని, బి ఆర్ఎస్ పార్టీ వాళ్లు పని కట్టుకొని ఒకే ఊరు నుంచి కూలికి వెళ్లే మహిళలను బలవంతంగా తీసుకువచ్చి సభలో కూర్చోబెట్టి కాంగ్రెస్పై దూషణకు దిగారని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు తీన్మార్ ఖాన్ ఏం కాదు అని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూడలేక.. టిఆర్ఎస్ పార్టీ వాళ్లకి కండ్లమంట ఎక్కువైందని, కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు అర్థరహితమని, దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై చర్చకు రావాలని. సవాల్ చేశారు. సింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ నాయకత్వంలో రూ.300 కోట్ల అభివృద్ధి జరిగిందని, పంచాయతీరాజ్ నిధుల నుంచి 230 పనులకు గాను, సీసీ రోడ్లు, అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు వంటి అభివృద్ధి పనులకు గాను, రూ. 24.50 కోట్లు, 2,400 రేషన్ కార్డులు, గాంధీనగర్లో పీహెచ్సీ భవన నిర్మాణానికి రూ .2 కోట్లు నిధుల మంజూరు, తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ .2 కోట్లు నిధులు మంజూరు, మాదారంలో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు, గుట్ట కింద గుంపులో రూ .9 కోట్ల నిధులతో గోదాం నిర్మాణం, 500 ఇందిరమ్మ ఇండ్లు, ఈ ఏడాది మండలంలో రైతుల వద్ద నుంచి 50 వేల క్వింటాళ్ల మొక్కజొన్న పంటను ప్రభుత్వ మద్దతు ధర రూ. 2400 కొనటం, ఇలా చెప్పుకుంటూ పోతే, ఒక్క కారేపల్లి మండలంలోనే వందల కోట్ల అభివృద్ధి జరిగిందని, ఇవేమీ టిఆర్ఎస్ నాయకులకు కండ్లకు కనిపించకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉందని, మరి టిఆర్ఎస్ పార్టీ వాళ్లు సిద్ధమా అని వారు సవాల్ విసిరారు. ఇప్పటికైనా కండ్లమంట తగ్గించుకొని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పనులకు సహకరించాలని వారు కోరారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసిన దూషణ వెనక్కి తీసుకోవాలని, బహిరంగంగా సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా మంత్రులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి నాయక్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, సింగరేణి సర్పంచ్ మేదరి టోనీ వీర ప్రతాప్, భాగ్యనగర్ సర్పంచ్ బానోత్ హీరాలాల్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్, సురపు రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, బోళ్ల రమేష్, ఎండి అనీఫ్, ఆదర్ల రాములు, సర్పంచ్ మోతీ వీరస్వామి, సర్పంచ్ దండు ప్రవీణ్, కడియాల సుధాకర్, వాంకుడోత్ గాంధీ, మజీద్ భాష, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## అద్దె భవనంలో పంచాయతీ కార్యాలయం.

- శిధిలావస్థకు చేరుకున్న భవనం.
- నూతన కార్యాలయం కోసం గ్రామస్తులు నిరీక్షణ.



**కారేపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగించవద్దని ప్రభుత్వాలకు సంబంధించిన భవనాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసిన నేటికీ చిన్న గ్రామ పంచాయతీల పరిస్థితి లో ఎలాంటి మార్పు లేదు. శిధిలావస్థకు చేరుకొని కూలిపోయే స్థితిలో ఉన్న భవనంలో పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతూ సిబ్బంది విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .సింగరేణి మండలం లో 16 పంచాయతీ కార్యాలయాలు నిర్మాణాలు చేపట్టగా బజ్జ తండా పాత కమలాపురంగుట్ట కింద గుంపు గుంపెళ్ళగూడెం నాను నగర్ తండా గ్రామపంచాయతీల నిర్మాణాలు పూర్తయిన బిల్లులు రాకపోవడంతో గత కొన్ని నెలలుగా అర్ధాంతరంగానే ఆగిపోయాయి. సింగరేణి మండలం జైత్రం తండా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలోనే కొనసాగుతుంది. ఈ పంచాయతీకి సంబంధించి ఐటీడీఏ ద్వారా పంచాయితీ కార్యాలయానికి స్థలం ఉండి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరైన నిర్మించడానికి కాంట్రాక్టర్ ఎవరు ముందుకు రాకపోవడంతో పనులు ప్రారంభించలేదు. ఎన్నో సంవత్సరాలుగా ప్రస్తుతం నడుస్తున్న అద్దె భవనంలోనే కార్యాలయం పనిచేస్తుంది. స్లాబ్ పెచ్చులు ఊడిపోయి శిధిలావస్థకు చేరుకుంది. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో పాలకవర్గం అధికారంలో ఉన్న ఆ గదిలో కూర్చునేందుకు నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు బ్లీచింగ్ పౌడర్ స్టేషనరీ సామాన్లతో నిండిపోయి కూర్చొని పనులు చేసుకుందామన్న సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ కార్యాలయ భవనాన్ని వేరేచోటకు మార్చడంతో పాటు నూతన పంచాయతీ కార్యాలయ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## అమ్మ ఒడికి మరో రూపం అంగన్వాడి టీచర్.



- టీచర్స్ ని శాలువాల తో సత్కరించిన కార్పొరేటర్ మునిగడప పద్మ.

**కొత్తగూడెం సెప్టెంబర్ 05 మన మీ వార్త:** అమ్మ ఒడికి మరో రూపం అంగన్వాడీ టీచర్స్ అని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అన్నారు. శనివారం నెహ్రూ బస్తి అంగన్వాడి సెంటర్ లో జరిగిన టీచర్స్ డే కార్యక్రమంలో అమ్మ కడుపులో పడిన నాటి నుంచి పాపాయి పాలు తాగే వయసు దాటి బడిబాట పట్టే వరకు ప్రతిక్షణం కంటికి రెప్పలా చూసుకుంటూ మరో అమ్మగా నిలిచే ప్రేమ మూర్తులు అంగన్వాడీ టీచర్స్ ఆమె కొనియాడారు. నడక నేర్పే తోలి అడుగుల్లో ఆరోగ్యాన్ని ఇచ్చే పౌష్టికాహారం తో పాటు ఆటపాటలతో వేసే తొలి చదువులో పునాదిలో మీ సేవలు అమూల్యం, అద్భుతమని అంగన్వాడీ టీచర్స్ ఉద్దేశించి అన్నారు. పిల్లల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ, సమాజ ఆరోగ్యానికి పునాదులు వేస్తూన్న అంగన్వాడీ టీచర్స్ కి, ఆయాలకు టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డివిజన్లోని మూడు సెంటర్ల అంగన్వాడి టీచర్స్ ని కార్పొరేటర్ మునిగడప పద్మ శాలువాలతో, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా సెంటరు లోని తల్లిదండ్రులు కుమార్ స్వాతి దంపతులు సెంటర్ కోసం టేబుల్ ఫ్యాన్ ను బహుమతిగా ఇవ్వడం మరియు కోరి ప్రియాంక అశోక్ కుమార్ దంపతులు రెండు కుర్చీలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎన్ సరోజ, దొంగ నీలవేణి, రమాదేవి, షహనాజ్ బేగం ఆయా వెంకటలక్ష్మి, తల్లులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కారేపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు అధ్యక్షతన వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఏడుగురు ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి వారిని శనివారం శనివారం సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఉపాధ్యాయులు నువ్వుల రామకృష్ణ, భౌతిక ఉపాధ్యాయుడు జడ్పీహెచ్ఎస్ పేరుపల్లి, ఏ అప్పారావు బయో సైన్స్ జడ్పీహెచ్ఎస్ మాణిక్యారం, సిహెచ్ కనకరాజు స్కూల్ అసిస్టెంట్ సోషల్, జడ్పీహెచ్ఎస్ బాజుమల్లాయిగూడెం శ్రీ ఏ జయ రమణి స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఎం.బాల్ సింగ్ ఎస్జీటి ఏహెచ్ఎస్ ఉసిరికాయలపల్లి జి అచ్చమ్మ ఎంపిపిఎస్ రంగురాళ్ల బోడు, మండలంలోని ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్యామ్లాల్, వి మంగీలాల్, బి మంగీలాల్, ఏ వీర్య, ఎం రాములు, మల్లం హరీష్ , పిఎస్ కారేపల్లి ప్రధానోపాధ్యాయులు కొండం రమేష్, లావుడియా లక్ష్మణ్ ఎల్ లక్ష్మణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిఆర్పిలు మండల విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లోప భూయిష్టంగా మారిన విద్యార్థుల పర్యవేక్షణ విద్యార్థుల సంఖ్య తగ్గిన మారని వార్డెన్ తీరు.

- మెనూకు బదులు పప్పు--ఆలుగడ్డ కూర-- మజ్జిగ విద్యార్థుల హాజరు పై పలు అనుమానాలు.






**కారేపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** ప్రభుత్వాలు విద్యార్థులకు నాణ్యమైన క్రమంలో ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన నినో విధానాన్ని ప్రవేశపెట్టి నిరుపేద గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించాల్సిన తాపత్రయ పడుతుంటే వసతి గృహాల నిర్వహించే వార్డెన్ల తీరు మారకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంలో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్నాయి అనడానికి నిదర్శనం రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల. వివరాల్లోకెళ్తే సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మెనూ అమలు,విద్యార్థుల హాజరు, పై పలు అనుమానాలు కలుగుతున్నాయి పాఠశాలలో మొత్తం80 మంది విద్యార్థులు ఉండగా శనివారం సుమారు 30 మంది మాత్రమే పాఠశాలలో ఉన్నారని మిగతా విద్యార్థులు ఇంటి దగ్గర ఉన్న ఆబ్సెంట్ పెట్టలేదని వచ్చిన విద్యార్థుల హాజరు కూడా వేసుకోవడం నెలకు ఒకసారి హాజరు వేసి అందరికీ ఫుల్ ప్రెసెంట్ పెట్టి ఇంతమందికి భోజనం అందిస్తున్నామని బిల్లు నొక్కేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కామన్ మెనూ ప్రకారం శనివారం ఉదయం పొంగల్ రైస్, మిల్క్ విత్ బూస్ట్, తరువాత బనానా, వాటర్ మిలన్, సపోటా, మధ్యాహ్నం భోజనంలో రైస్ బెండకాయ కర్రీ, నెయ్యి, రసం పెరుగు, బాయిల్డ్ టమాటా ఎగ్గ కర్రీ, ఉండాలి అయితే రేలకాయలపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో తమకు అందుతున్న భోజనం మాత్రం అందుకు భిన్నంగా ఉందని విద్యార్థులు ఆరోపించారు. పప్పు, ఆలుగడ్డ కూర, పెరుగు, పులుసుతోనే భోజనం సరిపెడుతున్నారని వారు వాపోయారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూను బోర్డుపై ప్రదర్శించినా.ఆ మెనూ ప్రకారం వంట చేయకపోతే ఆ బోర్డు ఎందుకని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు విలేకరుల ముందే విద్యార్థుల ఆవేదన తమ సమస్యలను పాఠశాల పరిధిలో చెప్పినా పట్టించుకోవడం లేదని, బయటకు చెబితే ఇబ్బందులుఎదురవుతాయని కొంతమంది ఉపాధ్యాయులు హెచ్చరిస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. ఇక తమకు జరుగుతున్న అన్యాయాన్ని చెప్పుకునేందుకు విద్యార్థులే పాఠశాల నుంచి బయటకు వచ్చి అక్కడికి వచ్చిన విలేకరుల ముందు కన్నీటి పర్యంతమై తమ బాధను చిన్నారులు వెళ్లబోసుకోవడం కలచివేసే అంశంగామారింది.చదువుకోవాల్సిన వయసులో తమ భోజనం, వసతి, పర్యవేక్షణ కోసం మీడియా ముందు మొరపెట్టుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు మామూలు మత్తులో ఉండడంతో విద్యార్థులను పట్టించుకునే వారు లేరని విద్యార్థి తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు అవార్డులు అందుతున్న వేళ..మరోవైపు విద్యార్థులు మాత్రం పాఠశాలలో తమను పట్టించుకునేవారు లేరని ఆరోపించడం చర్చనీయాంశంగా మారింది.విద్యార్థుల ఆరోపణల ప్రకారం, పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు అవార్డుల కార్యక్రమానికి వెళ్లడంతో విద్యార్థుల పర్యవేక్షణ మరింత లోపించిందని చెబుతున్నారు.ఉపాధ్యాయుల గైర్హాజరీతో సమీప ప్రాంతము జైత్రం తండా గ్రామానికి చెందిన 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు మధ్యాహ్నం పూట వారిని పర్యవేక్షించే ఉపాధ్యాయులు లేకపోవడంతో కాలిబాటన ఇంటి బాట పట్టారు. ఇంటికి వెళ్లే క్రమంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని విద్యార్థి తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో ప్రతిరోజూ విద్యార్థుల వాస్తవ హాజరు నమోదు చేయకుండా.. నెలకు ఒకసారి విద్యార్థులంతా హాజరైనట్లు నమోదు చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. గతంలోనూ ఓ వార్డెన్ ఉన్నప్పుడు విద్యాశాఖకు ఇచ్చిన విద్యార్థుల సంఖ్య ఒకటైతే ఐటీడీఏ శాఖకు బిల్లు కోసం ఇచ్చిన సంఖ్య వేరుగా ఉండడంతో అప్పుడు ప్రత్యేక కథనాలు రాసినప్పటికీ ఉన్నతాధికారులు మామూలు తీసుకొని చర్యలు తీసుకోలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్న ఐటీడీఏ పిఓ కు ఉన్నతాధికారులు తప్పుడు రిపోర్ట్ ఇస్తున్నారని విద్యార్థి సంఘ నాయకుల్లో ఆరోపిస్తున్నారు.హాజరు రిజిస్టర్, వంట సరుకుల వినియోగం, విద్యార్థుల సంఖ్య, మెనూ అమలు, రోజువారీ పర్యవేక్షణ రికార్డులను ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రామవరం లో జులూస్ -ఏ -మొహమ్మది ఉత్సవాలు విజయవంతం.

**కొత్తగూడెం సెప్టెంబర్ ఐదు మీ వార్త ఆర్ సి:** రామవరం 14నెంబర్ ఏరియా లోని మదీనా మస్జీద్ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో విశ్వకారుణ్య మూర్తి మొహమ్మద్ ప్రవక్త గారి 1501వ జన్మదిన సందర్భంగా రామవరం లో మీలాదున్నబి శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మైనార్టీ నాయకులు జిల్లా ఉర్దూ ఘర్ సముదాయల చైర్మన్ డా. నయీమ్ ఖురేషి ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగించారు. ప్రజా ఉద్యమాలతోఢిల్లీ రాంలీల మైదానంలో కార్యక్రమం లో బిజీ గా ఉన్న రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు , జిల్లా పార్టీ కార్యదర్శి రధ సారధి సాబీర్ పాషా ఒక ప్రకటన ద్వారా రామవరం ముస్లిం సమాజానికి మీలాదున్నబి శుభాకాంక్షలు తెలియ చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో రామవరం ఈద్గాహ్ కమిటీ అధ్యక్షులు ఫహీం, కొత్తగూడెం ఏ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఏ ఎస్ జె జిల్లా కార్యదర్శి హుస్సేన్, గౌసియా మస్జీద్ అధ్యక్షులు యూసుఫ్, రహీం ఖురేషి మస్జీద్ ఉపాధ్యక్షులు ఖయుమ్, పట్టణ మైనార్టీ నాయకులు షమీ, రహీం ఖురేషి మెమోరియల్ జామియా ఆలా హజ్రత్ లిల్ బనాత్ చైర్మన్ అహ్మద్ పాషా, 2ఇంక్లైన్ ఉప సర్పంచ్ సింగిరాల రమేష్, ప్రశాంతి నగర్ సర్పంచ్ వాడే రాములు, 3ఇంక్లైన్ సర్పంచ్ గాంధీ, మైనార్టీ నాయకులు కరీం, షరీఫ్, హుస్సేన్, కమిటీ సభ్యులు మొహమ్మద్, అఫ్జల్, సర్వర్, ఖాజా, అలీం, గౌస్, యాకుబ్ పాషా మరియు అన్ని మస్జీద్ ల ఉలమాలు, అన్ని వర్గాల ప్రజలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉస్మాన్ పాషా మాట్లాడుతూ శాంతి ర్యాలీ ని విజయవంతం చేసిన ముస్లిం ప్రజానీకానికి, పోలీస్ సిబ్బందికి,మీడియా ప్రతినిధులకు ధన్యవాదములు తెలియ చేయటం జరిగింది.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఎంఈఓ పి.వి. రమణ.

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా ఘన సత్కారం.





**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో చర్ల మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ పి.వి. రమణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు.
కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేసి, పి.వి. రమణ విద్యా సేవలందిస్తున్న కృషిని అభినందిస్తూ జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యారంగానికి ఆయన అందిస్తున్న విశేష సేవలు, బోధనా రంగంలో కనబరిచిన ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తోటి ఉపాధ్యాయులు స్థానిక ప్రముఖులు ఎంఈఓ పి.వి. రమణ కి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులు.ఈ సప్త గురువులు.




**సత్తుపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త అర్ సి:** ప్రభుత్వ ప్రైవేటు విద్యారంగాల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న సత్తుపల్లి మండలానికి చెందిన ఏడుగురు గురుపూజోత్సవ దినాన్ని పురస్కరించుకొని సత్కారం పొందారు. సెప్టెంబరు ఐదవ తేదీన డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ జన్మ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకలో సత్తుపల్లి మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు కె.మోషే(బుగ్గపాడు), బి. పద్మినిరాణి (సహొపద్యాయిని, బయాలజీ, జడ్. పి. గర్ల్స్, అయ్యగారిపేట), హెచ్.నాగమ్మ (సహొపధ్యాయిని, బయాలజీ, జడ్. పి. గర్ల్స్,అయ్యగారిపేట), ఆర్. చిట్టికుమారి (సాహొ పద్యాయిని, బయాలజీ,జడ్. పి.గర్ల్స్,అయ్యగారిపేట), ఏ.రవీంద్రారెడ్డి,(ఎస్. జి. టి.పి.ఎస్.గుడిపాడు), ప్రైవేట్ విద్యా రంగానికి చెందిన మందపాటి ప్రభాకరరెడ్డి (పి.ఆర్. గౌతమ్ స్కూల్) పి. నాగేశ్వరరావు (విశ్వశాంతి విద్యాలయం) అవార్డు పొందిన వారిలో ఉన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు పాఠశాలల అభివృద్ధి కోరకు చేసిన కృషికి గాను ఈ అవార్డులు పొందరు. ప్రైవేట్ విద్యారంగానికి చెందిన ప్రభాకరరెడ్డి,నాగేశ్వరరావులు విద్యతో పాటు చేస్తున్న సమాజిక సేవలకు ఈ పురస్కారం లభించింది. శనివారం ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ దివాకర,టి.ఎస్., జిల్లా విద్యాధికారి సదానందం అధికారులు పాల్గొన్నారు.

## పాయం దుర్గారావు అకాల మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటు -- ఎమ్మెల్యే జారె.



**అశ్వరావుపేట సెప్టెంబర్ 05 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** అశ్వరావుపేట మండలానికి చెందిన ప్రముఖ ఆదివాసీ నాయకుడు పాయం దుర్గారావు ఖమ్మం రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ లి దుర్గారావు పార్థివదేహాన్ని సందర్శించి, నివాళు లర్పించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి శవ పంచనామా పనులు దగ్గరుండి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పాయం దుర్గారావు మరణం ఆదివాసీ సమాజానికి తీరని లోటు అని, ఆయన ప్రజల కోసం చేసిన సేవలు మరవలేనివని కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు.

# చర్ల గురుదేవ్ విద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం -- ఒకరోజు ఉపాధ్యాయులుగా ఆకట్టుకున్న విద్యార్థులు.






**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** చర్ల మండల కేంద్రంలోని గురుదేవ్ విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన 'స్వీయ బోధనా దినోత్సవం' ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. ప్రీ ప్రైమరీ నుండి పదవ తరగతి వరకు గల బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని, తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో 186 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులు గా, ఆయాలుగా, పి.ఇ.టి. పి ఈ టి లుగా, కార్యాలయ సిబ్బందిగా వివిధ బాధ్యతలను స్వీకరించారు. తాము చేపట్టిన బాధ్యతలను ఎంతో క్రమశిక్షణతో, చక్కటి సమన్వయంతో నిర్వహించి పాఠశాల నిర్వహణను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అకడమిక్ కోఆర్డినేటర్లు ఎం.వి. సుబ్రహ్మణ్యం జి. శ్రీనివాస్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని, ఉపాధ్యాయుడు తనను తాను అభివృద్ధి చేసుకుంటే ఒక తరం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.
విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని యాజమాన్యం తెలిపింది. "గురువు మారితే విద్య మారుతుంది. విద్య మారితే విద్యార్థి మారుతాడు... విద్యార్థి మారితే ఒక తరం మారుతుంది" అనే స్ఫూర్తిదాయక సందేశంతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

# రామవరం లో జులూస్ -ఏ -మొహమ్మది ఉత్సవాలు విజయవంతం.






**కొత్తగూడెం సెప్టెంబర్ ఐదు మీ వార్త ఆర్ సి:** రామవరం 14నెంబర్ ఏరియా లోని మదీనా మస్జీద్ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అంకుష్ ఆధ్వర్యంలో విశ్వకారుణ్య మూర్తి మొహమ్మద్ ప్రవక్త గారి 1501వ జన్మదిన సందర్భంగా రామవరం లో మీలాదున్నబి శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మైనార్టీ నాయకులు జిల్లా ఉర్దూ ఘర్ సముదాయల చైర్మన్ డా. నయీమ్ ఖురేషి ముఖ్య అతిధి గా పాల్గొని ప్రసంగించారు. ప్రజా ఉద్యమాలతోఢిల్లీ రాంలీల మైదానంలో కార్యక్రమం లో బిజీ గా ఉన్న రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు , జిల్లా పార్టీ కార్యదర్శి రధ సారధి సాబీర్ పాషా ఒక ప్రకటన ద్వారా రామవరం ముస్లిం సమాజానికి మీలాదున్నబి శుభాకాంక్షలు తెలియ చేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో రామవరం ఈద్గాహ్ కమిటీ అధ్యక్షులు ఫహీం, కొత్తగూడెం ఏ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఏ ఎస్ జె జిల్లా కార్యదర్శి హుస్సేన్, గౌసియా మస్జీద్ అధ్యక్షులు యూసుఫ్, రహీం ఖురేషి మస్జీద్ ఉపాధ్యక్షులు ఖయుమ్, పట్టణ మైనార్టీ నాయకులు షమీ, రహీం ఖురేషి మెమోరియల్ జామియా ఆలా హజ్రత్ లిల్ బనాత్ చైర్మన్ అహ్మద్ పాషా, 2ఇంక్లైన్ ఉప సర్పంచ్ సింగిరాల రమేష్, ప్రశాంతి నగర్ సర్పంచ్ వాడే రాములు, 3ఇంక్లైన్ సర్పంచ్ గాంధీ, మైనార్టీ నాయకులు కరీం, షరీఫ్, హుస్సేన్, కమిటీ సభ్యులు మొహమ్మద్, అఫ్జల్, సర్వర్, ఖాజా, అలీం, గౌస్, యాకుబ్ పాషా మరియు అన్ని మస్జీద్ ల ఉలమాలు, అన్ని వర్గాల ప్రజలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉస్మాన్ పాషా మాట్లాడుతూ శాంతి ర్యాలీ ని విజయవంతం చేసిన ముస్లిం ప్రజానీకానికి, పోలీస్ సిబ్బందికి,మీడియా ప్రతినిధులకు ధన్యవాదములు తెలియ చేయటం జరిగింది.

# ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు.





**సత్తుపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త అర్ సి:** సత్తుపల్లి భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మ దినం (సెప్టెంబర్ 5) జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి డివిజన్‌లోని మూడు ప్రైవేట్ పాఠశాలలకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయి. ఖమ్మంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్, జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం, ఇతర విద్యాశాఖ అధికారులు అవార్డులను అందజేశారు. సత్తుపల్లి డివిజన్ నుంచి అవార్డులు అందుకున్న ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు సత్తుపల్లి నుంచి కే పి ర్ గౌతమ్ మోడల్ స్కూల్ (మందపాటి ప్రభాకర్ రెడ్డి), విశ్వశాంతి విద్యాలయం (పసుపులేటి నాయనేశ్వరరావు), కల్లూరు బాలాజీ స్కూల్, (వలసాల బాలాజీ) ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు అవార్డు గ్రహీతలను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. విద్యారంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులకు ఈ అవార్డులు అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## చర్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో 'బాకీ కార్డుల' పంపిణీ..
## ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: దొడ్డి తాతారావు.







**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** అధికారంలో కి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీలు మరియు 420 హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం చర్ల పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి 'బాకీ కార్డులు' పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పి నేడు ప్రజలను విస్మరించారని విమర్శించారు. చేతకాని పాలనపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను విమర్శించడం మానుకుని, ఇచ్చిన హామీలు అమలు చేయనందుకు ముందుగా ప్రభుత్వమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, యువజన విభాగం నాయకులు కాకి అనిల్, అంబోజి సతీష్, గోరింట్ల వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ కట్టం కన్నారావు, గదెంశెట్టి కిశోర్, తడికల బుల్లేబాయ్, పసికంటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిపుడెం పంచాయతీలో జోరుగా అభివృద్ధి కార్యక్రమాలు ఓటరు నమోదు
## ప్రత్యేక క్యాంపుతో పాటు విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేసిన సర్పంచ్ సోయం నాగలక్ష్మి.

**చర్ల సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** ఉప్పరిపుడెం గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సర్పంచ్ సోయం నాగలక్ష్మి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. శుక్రవారం గ్రామపంచాయతీలో పలు ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరి గూడెంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, అలాగే ఓటర్ జాబితాలో ఏవైనా తప్పులుంటే సరిదిద్దుకోవాలని ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపింగ్ నిర్వహించారు. అలాగే, ఉపాధ్యాయ దినోత్సవాన్ని



పురస్కరించుకుని సింగసముద్రం మరియు ఉప్పరగూడెం అంగన్వాడీ పాఠశాలల విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేసి వారిలో ఉత్సాహం నింపారు. గ్రామానికి మంజూరైన కొత్త విద్యుత్ స్తంభాలను (కరెంట్ పోల్స్) సింగసముద్రంలో వేయించే పనులను సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, మిషన్ భగీరథ వాటర్ సిబ్బంది తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## కామేపల్లి మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.





- అవార్డులు అందజేసి అభినందించిన ఎం ఇ ఓ జి.వెంకట్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు.
- సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది.
- చేసే సేవలను బట్టే తగిన గుర్తింపు.

**కామేపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** సమాజంలో అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్ అన్నారు.చేసే సేవలను బట్టే సమాజంలో గురువులకు తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు.కామేపల్లి మండలం ముచ్చర్ల - జాస్తిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో విశిష్ట సేవలు అందించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 10 మంది ఉపాధ్యాయులను ఎం ఇ ఓ జి.వెంకట్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అవార్డులను అందజేసి అభినందించారు.ఎల్.శంకర్ --ఎల్.ఎఫ్.ఎల్. హెచ్.ఎం.ఎంపీపీఎస్ కొమ్మినేపల్లి,బి.వీరన్న -- ఎస్.జి.టి. --ఎంపీపీఎస్ గోవింద్రాల బంజర,కె.పుష్ప -- ఎస్.జి.టి. -- ఎంపీయూపీఎస్ తా ళ్ళగూడెం,బి.చందు -- ఎస్.జి.టి. -- జీపీఎస్ ఒ డ్డుగూడెం,ఎం.శ్రీనివాస్ రావు -- ఎస్.జి.టి. -- ఎం పీపీఎస్ మద్దులపల్లి (ఎస్టీ కాలనీ),డి.వి.సత్యం -- ఎస్.జి.టి. -- ఎంపీపీఎస్ గోవింద్రాల బంజర సరస్వతి -- ఎస్.జి.టి. -- జీపీఎస్ గోవింద్రాల,బి. వేణు -- ఎస్.జి.టి. -- ఎంపీయూపీఎస్ సాతాని గూడెం, జె.బన్సీలాల్ -- ఎస్.జి.టి. -- ఎంపీపీఎస్ ఊటుకూరు, ఐ.నాగన్న -- ఎస్.జి.టి. -- ఎంపీపీ ఎస్ పొన్నేకల్ లను ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.అదే విధంగా గత సం వత్సరం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ఎం.రత్నకిరణ్ -- ఎస్.జి.టి. -- ఎంపీపీఎస్ రామకృష్ణాపురం,బి.సీతారాం -- ఎస్.జి.టి. -- ఎంపీపీఎస్ పొన్నేకల్ లను సన్మానించి వారి సేవలను అభినందించడం జరిగింది. విద్యార్థుల అభ్యున్నతికి,విద్యా రంగ అభివృద్ధికి విశిష్ట సేవలందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు టి జి టి టి ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాలోత్ రామారావు, టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.లింగా నాయక్, పిఆర్టియు మండల అధ్యక్షులు పి.రాములు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు నల్లమోతు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేశ్వర్లు, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు బి.నాగు, ఉపాధ్యాయులు ఎం.నాగయ్య, తోటమళ్ళ పవన్, బోడ మీట్య నాయక్ తదితరులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మా నించడం జరిగింది.కాగా తొలుత ఉపాధ్యాయులు ఎంఈఓ జి.వెంకట్, కాంప్లెక్స్ హెచ్‌ఎం పడిగ జ్యోతిని సన్మానించి వారి సేవలను ప్రశంసించడం జరిగింది.

## వురిమళ్ల ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం.

- ప్రముఖ రచయిత చిమ్మపూడి శ్రీరావుమూర్తికి భోగోజు సముద్రమ్మ పురుషోత్తం స్మారక నగదు పురస్కారం.

**ఖమ్మం సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** ఖమ్మంలోని వురిమళ్ల ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్‌లో ఆదివారం ఉదయం పది గంటలకు పురస్కారాల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు వురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు శనివరం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన వురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల, వురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల విజేతలకు బహువుతుల పురస్కారాలను అందచేయునున్నట్లు తెలిపారు. ఖమ్మంలోని ప్రముఖ రచయిత, బహుముఖ సాహితీవేత్త చిమ్మపూడి శ్రీరావుమూర్తికి భోగోజు సముద్రమ్మ, పురుషోత్తం స్మారక పురస్కారాన్ని అందచేస్తునట్లు తెలిపారు. ఈ సందర్భంగా పది వేల నగదుతో పాటు మెమెంటో బహుకరిస్తున్నట్లు తెలిపారు. అక్షరాల తోవ నిర్వహకులు దాసరోజు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి, రచయిత, వివుర్శకులు ప్రసేన్, కాళోజీ అవార్డుగ్రహీత సీతారాం, ప్రముఖ కవులు రవిమారుత్, ఆనందాచారి, ప్రముఖ సాహితీవేత్త కొండపల్లి నిహారిణి, ప్రముఖ సామాజికవేత్త పారుపల్లి ఝాన్సీ, ప్రముఖ సాహితీవేత్త బ్రహ్మానందరెడ్డి, ప్రముఖ బాలసాహితీవేత్త మధుసూదన్‌రాజు, మహిళా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ విజయులక్ష్మీ, మహిళా చైతన్య ప్రతినిధి సుమతి, ప్రముఖ సాహితీవేత్త దాసోజు పద్మావతి, కథల పోటీ న్యాయునిర్ణేత శ్రీకంఠస్ఫూర్తి, కవితల పోటీ న్యాయ నిర్ణేత టి.శ్రీరంగస్వామి హాజరు కానున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కవులు, రచయితలు, కళాకారులు, సాహిత్యాభిమానులు హాజరై వార్షికోత్సవ మహోత్సవాన్ని జయుప్రదం చేయాలని కోరారు.

## ఘనంగా ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి.



**ఖమ్మం సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ సభ్యులు కొండ బాల కర్ణాకర్, కేతినేని హరీష్, లు హాజరై ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాట్లాడుతూ రాధాకృష్ణన్ 20వ శతాబ్దపు అత్యంత ప్రభావవంతమైన విశిష్ట పండితులలో ఒకరని, భారతీయ విద్యావేత్త, రాజనీతిజ్ఞుడు.1952 నుండి 1962 వరకు భారత ఉప రాష్ట్రపతిగా భారత రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెనుగొండ ఉపేందర్, కర్నాటి అశ్వినీ కుమార్, రావెళ్ల అనంతరామయ్య, చల్లగుండ్ల రమేష్, భద్రం గౌడ్, చింతనిపు నాగేశ్వరరావు, తాళ్లూరి నారాయణ, మల్లంపాటి లహరిన్, ఆర్ ప్రసాద్, బానోత్ శ్రీను, నరసింహారావు, శివ, తదితరులు ఉన్నారు.

## ఆర్కే పురంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు.

- విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్ ద్వాలి, ఉప సర్పంచ్ బన్సీలాల్.



**కామేపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం రామకృష్ణాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.రత్న కిరణ్, సహోపాధ్యాయురాలు సుశీల ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పాలకవర్గ సభ్యులు భాగం రంగారావు, గ్రామ పెద్దలు సూదనపు కోటయ్య శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి సేవలను కొని యాడారు.హెచ్‌ఎం రత్న కిరణ్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందడం, పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ఆదర్శంగా నిలపటం, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేసి విద్యార్థుల సంఖ్యను గణ నీయంగా పెంచి పాఠశాలకు మండల, జిల్లా స్థాయిలో తగిన గుర్తింపు తీసుకురావడం గర్వ కారణం అన్నారు.అనంతరం వారు విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫామ్ పంపిణీ చేశారు.విద్యార్థులు చక్కగా చదువుకొని విద్యా రంగంలో రాణించుటకు ప్రాథమిక దశ నుండే కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఆల్ ఇండియా కిసాన్ రైతు మహాసభను జయప్రదం చేయాలి.

- యూరియా యాప్ ను రద్దుచేసి రైతులకు నేరుగా అందజేయాలి.
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ.



**కామేపల్లి సెప్టెంబర్ 05 మీ వార్త ప్రతినిధి:** ఆల్ ఇండియా కిసాన్ రైతు మహాసభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు.సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ కార్యాలయం లో శనివారం బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ప్రజా సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. మండలంలో దెబ్బతిని ప్రమాద భరితంగా ఉన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేయాలని కోరారు.సాదా బైనామా దరఖాస్తులను పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.లేని పక్షంలో రానున్న రోజుల్లో రైతులను సమీకరించి ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు వింజం నాగభూషణం,పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి,బాదావత్ శ్రీను,ఆమంచి అంజయ్య, మండల కమిటీ సభ్యులు అడప ఉపేందర్,ఏర్పుల శాంతయ్య,లావుడియా బా వుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎస్ టేకుల తండా ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు



**కామేపల్లి, సెప్టెంబర్ 5 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం టేకుల తండ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ శనివారం రాష్ట్ర స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన నిర్వహించిన కార్యక్రమంలో కిషన్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేసి ఘనంగా సత్కరించారు.నగదు బహుమతిని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలస్ ఐఏఎస్, కమిషనర్ యోగితా రానా ఐఏఎస్ తదితరుల చేతుల మీదుగా అందుకున్నారు.పాఠశాల అభివృద్ధికి,విద్యార్థులకు విలువలతో కూడిన విద్య ను అందించినందుకు,విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశపరచడం,గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవడం,జిల్లా స్థాయి ఉద్దీపకము టాలెంట్ టెస్ట్ నిర్వహించడం లాంటి విషయాలను పరిగణలో తీసుకొని కిషన్ కు అవార్డును అందజేశారు.కిషన్ సేవలను, అతని కృషి,పట్టుదలను ఈ సందర్భంగా ప్రశంసించారు.రాష్ట్రస్థాయిలో కిషన్ అవార్డు అందుకోవడం పట్ల కామేపల్లి మండలం తో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతుంది.అభినందనలు వెల్లివిరుస్తున్నాయి.

## చిన్నారిపై విధి కుక్కల గుంపు దాడి..

- తీవ్రంగా గాయపడ్డ చిన్నారి.
- అధికారుల నిర్లక్ష్యమే కుక్కల స్వైర విహారానికి కారణం.
- భద్రాచలం ప్రాంత ప్రజలు.



**భద్రాచలం సెప్టెంబర్ 05 మీ వార్త:** భద్రాచలం పట్టణంలోని శనివారం సాయంత్రం చర్ల రోడ్డు నుండి ఏ ఎస్ ఆర్ కాలనీ కి వెళ్లే దారిలో సుమారు పది కుక్కలు చిన్నారిపై విచక్షణ రహితంగా దాడి చేశాయి. ఈ దాడిలో బాబు ముక్కుపై అదేవిధంగా కుడి బుగ్గ పై తీవ్రంగా గాయమైంది. ప్రస్తుతం బాబుని భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్య నిమిత్తం తరలించారు. భద్రాచలంలో ఎటు చూసినా వీధి కుక్కలు స్వైర విహారం రోజురోజుకీ పెరుగుతుంది. అధికారుల సైతం చూసి చూడనట్టుగా వ్యవహరించడంపై భద్రాచలం ప్రాంత ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుక్కల దాడిలో బాబు ప్రాణాలకు ఏదైనా జరిగితే, అధికారులు ఏ సమాధానం చెబుతారు అని ప్రశ్నిస్తున్నారు. కుక్కల స్వైర విహారం అరికట్టడ...

## బీఆర్ ఎస్ భవన్ గేటు కూడా తొక్కనివ్వం

**నల్గొండ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఆమె బీఆర్ఎస్ లో చేరుతారని ఓవైపు, బీజేపీలో చేరుతారని మరోవైపు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సురేఖ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరవచ్చనే ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కొండా సురేఖను బీఆర్ఎస్‌లోకి రానిచ్చే ప్రసక్తే లేదని, ఆమెను ఆఖరికి తెలంగాణ భవన్ గేటును కూడా తాకనివ్వబోమని తేల్చిచెప్పారు. పార్టీని వీడి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలను తిరిగి చేర్చుకోబోమని.. వారిలో ఒకరిద్దరికి తప్ప మిగతా ఎవరికీ గులాబీ తలుపులు తెరిచేది లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో, కాంగ్రెస్ నుంచి ఇప్పటికే ఇద్దరు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి రావడానికి సిద్ధంగా ఉన్నారంటూ ఆయన సరికొత్త బాంబు పేల్చారు.ఇదే క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై కూడా జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజగోపాల్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నా ఆయనను బీఆర్ఎస్‌లోకి తీసుకోమని చెప్పారు. ఒకవేళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆయనకు మంత్రి పదవి కట్టబెడితే అది పూర్తిగా డబ్బులకు అమ్ముడుపోయినట్లేనని సంచలన ఆరోపణలు చేశారు. కొండా సురేఖ, ఆమె కుమార్తె సుస్మిత చేసిన తీవ్ర ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేసిన ఆయన... రాబోయే శాసనసభ సమావేశాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను, ముఖ్యంగా 22ఏ భూముల స్కామ్‌ను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పక్కా వ్యూహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు.

## గోదావరిలోకి దూకిన కుటుంబం

**రాజమండ్రి :** మరో కుటుంబం గోదావరిలో దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఇటీవల ఏఈ నూకరాజు కుటుంబం గోదావరిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మరువక ముందే మరో విషాదం చోటుచేసుకుంది. భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలతో కలిసి గోదావరి నదిలోకి దూకారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని యలమంచిలి మండలం చించినాడ బ్రిడ్జి వద్ద ఓ కుటుంబం గోదావరి నదిలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపుతోంది.కుటుంబం గోదావరి నదిలోకి దూకినట్లు గమనించిన వెంటనే అక్కడే ఉన్న జాలర్లు వివాహితను కాపాడారు. ఆమె భర్తతో పాటు ఇద్దరు పిల్లల కోసం గోదావరిలో గాలింపు చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని గజ ఈతగాళ్ల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్యాయత్నం చేసినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆత్మహత్యకు యత్నించింది తణుకుకు చెందిన నంబూరి శ్రీనివాస్ కుటుంబం. శనివారం (సెప్టెంబర్ 5న) ఉదయం యలమంచిలి మండలంలోని చించినాడ బ్రిడ్జి వద్దకు వచ్చింది. ఆపై భార్యాభర్తలు, ఇద్దరు పిల్లలతో కలిసి ఒక్కసారిగా పైనుంచి గోదావరి నదిలోకి దూకింది. ఇది గమనించిన జాలర్లు శ్రీనివాస్ భార్య పద్మినిని రక్షించారు. శ్రీనివాస్‌తో పాటు కొడుకు వెంకటేశ్వర్, కుమార్తె నిత్యశ్రీ గల్లంతయ్యారు. జాలర్లు రక్షించిన తరువాత పద్మినిని చికిత్స కోసం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది.

## ఇన్ స్టాలో పరిచయం... తర్వాత కిడ్నాప్

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర కలకలం రేపిన గుంటూరు టెన్త్ క్లాస్ విద్యార్థిని కిడ్నాప్ కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. దమ్ముంటే తనను పట్టుకోవాలని ఛాలెంజ్ చేసిన నిందితుడ్ని పోలీసులు హర్యానాలో అరెస్ట్ చేశారు.

# నేను సైతం చేయూత - విద్యా యాత్ర: మన ఎమ్మెల్యే- మన బడి.





- ఐదు మండలాల్లో ఘనంగా గురుపూజోత్సవం -
- ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సన్మానం.

**అశ్వరావుపేట సెప్టెంబర్ 05 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యారంగ పరిరక్షణకు, విద్యాభివృద్ధికి శ్రీకారం చుడుతూ "నేను సైతం చేయూత" కార్యక్రమంలో భాగంగా "విద్యా యాత్ర: మన ఎమ్మెల్యే-- మన బడి" అనే నూతన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వేడుకగా ప్రారంభించి నిర్వహించారు. ఈ విద్యా యాత్రలో భాగంగా చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట మరియు అశ్వారావుపేట మండలాల విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం (గురుపూజోత్సవం) వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా రంగంలో విశేష సేవలందించిన ఐదు మండలాల ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ --- "విద్య అనేది కేవలం పుస్తకాల్లోని జ్ఞానం మాత్రమే కాదు అది జీవితాన్ని ప్రభావితం చేస్తుంది, సమాజాన్ని పునర్నిర్మించే మహత్తర శక్తి" అని స్పష్టం చేశారు. సమాజ పురోగతికి, వ్యక్తుల సమగ్ర వికాసానికి విద్య అత్యంత కీలకమైన పునాది అని పేర్కొంటూ విద్య యొక్క ప్రయోజనాలను వివరించారు. విద్య మనిషికి మంచి-చెడులను విచక్షించే ఆలోచనా శక్తిని, సమాజంలో ధైర్యంగా జీవించే ఆత్మవిశ్వాసాన్ని అందిస్తూ క్రమశిక్షణ, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందన్నారు. అలాగే నాణ్యమైన విద్య మంచి ఉద్యోగ, వ్యాపార అవకాశాలను తెచ్చిపెట్టి ఉన్నత శిఖరాలను చేరుకునే దిశగా, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి శక్తివంతమైన సాధనంగా మారుతుందని తెలిపారు. సమాజానికి దిశానిర్దేశం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. అంతే కాకుండా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యావ్యవస్థ బలోపేతానికి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సమగ్ర సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల కోసం 'అమ్మ ఆదర్శ పాఠశాలల' ద్వారా బడుల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల వంటి మౌలిక వసతులు కల్పించడంతో పాటు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఉచితంగా రెండు జతల యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు మరియు నోట్‌బుక్స్‌ను అందజేసిందన్నారు. అలాగే పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విడుదల, సివిల్స్ ప్రిలిమ్స్ సాధించిన అభ్యర్థులకు 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయం' కింద రూ.1,00,000 ఆర్థిక సాయం మరియు గురుకులాల్లో మెస్, డైట్ ఛార్జీల పెంపు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు. మరోవైపు ఉపాధ్యాయ రంగానికి సంబంధించి 11,062 పోస్టులతో 'మెగా డీఎస్సీ ద్వారా వేగంగా ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేయడం, ఏళ్లేళ్లుగా నిలిచిపోయిన టీచర్ల ప్రమోషన్లు, పారదర్శక బదిలీల ప్రక్రియను పూర్తి చేయడం, భాషా పండితులు మరియు పి ఈ టి పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయడం మరియు సమగ్ర శిక్షా సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం ద్వారా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విద్యాశాఖలో మెరుగైన వాతావరణాన్ని కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓస్, సర్పంచులు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# గిరిజన ఆశ్రమ పాఠశాల పూర్వ విద్యార్థికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

- ఐటీడీఏ పీవో రాహుల్ చేతి మీదుగా అవార్డు అందుకున్న నాగేశ్వరరావు
- అభినందించిన ఉపాధ్యాయులు
- హర్షం వ్యక్తం చేసిన జోగ్గూడెం ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు

**కామేపల్లి, సెప్టెంబర్ 5 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామానికి చెందిన జర్పల నాగేశ్వరరావు గిరిజన ఆశ్రమ పాఠశాల లోనే విద్యాబుద్ధులు నేర్చుకొని,తాను చదువుకు న్న పాఠశాలకే ఉపాధ్యాయుడిగా సేవలందించాలనే సంకల్పంతో 2012 సంవత్సరంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడిగా నాగేశ్వరరావు నియమితులయ్యారు.ప్రస్తుతం ఏన్కూరు మండలం మూలపోచారం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) గా విధులు నిర్వహిస్తున్నారు.తాను చదువుకున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలోని నిరుపేద గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో, "ఉత్తమ బోధనతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, జీవన నైపుణ్యాల అభివృద్ధి తదితర అంశాల్లో విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆయన విశేషంగా కృషి చేస్తున్నారు.విద్యార్థులలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి, ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్



బి.రాహుల్ చేతుల మీదగా గురుపూజోత్సవం

సందర్భంగా నాగేశ్వరరావు కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ చిన్నప్పుడు నేను చదువుకునే సమయంలో ప్రస్తుతం ఉన్నంత మంచి మెనూ,వసతులు అందుబాటులో ఉండేవి కావు.ఎన్నో కష్టాల మధ్య విద్యను అభ్యసిం చాను.నేడు అదే గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంతో రుచికరమైన మెనూతో పాటు మెరుగైన వసతులు, మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉండటం ఎంతో సంతోషంగా ఉంది.మొదటగా నేను గిరిజన బిడ్డగా పుట్టినందుకు చాలా సంతోషిస్తున్నాను అన్నారు.ఇదే గిరిజన ఆశ్రమ పాఠశాల లో గత 14 సంవత్సరాల నుండి ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ప్రతి విద్యార్థి నా సబ్జెక్టులో మంచి మార్కులు సాధించడంతో పాటు పాఠ శాలకు 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయడం నాకు ఎంతో సంతృప్తినిస్తోందని అన్నారు.ఈ సంవత్సరం ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.రాహుల్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది" అని తెలిపారు.నాగేశ్వరరావుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించనుండటంపై గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆయన స్వగ్రామమైన జోగ్గూడెం సర్పంచ్,గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.అభినందనలు తెలిపారు.

# మద్దులపల్లి హైస్కూల్ హెచ్ఎం భూక్య రమేష్ కు జిల్లా స్థాయిలో బెస్ట్ అవార్డు



- అవార్డును ప్రధానం చేసి అభినందించిన జిల్లా కలెక్టర్

**కామేపల్లి, సెప్టెంబర్ 5 మీ వార్త ప్రతినిధి :** కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య రమేష్ శనివారం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రమేష్ అవార్డును అందుకోవడం జరిగింది.విద్యా,సామాజిక విభాగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను రమేష్ కృషి, పట్టుదలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసి బెస్ట్ అవార్డు అందజేసి అభినందించడం జరిగింది.హెచ్ఎం రమేష్ కు బెస్ట్ అవార్డు అందజేయడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,రాజకీయ పక్షాల నాయకులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.అభినందించి వారి సేవలను ప్రశంసించారు.

